క్లుప్తంగా

ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన



బాల్కొండ: నాగాపూర్ గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. నందిపేట్ మండల కేంద్రంలోని పల్గుట్ట మహరాజ్ మంగిరాములు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం అందరికి ఆదర్శం



బాల్కొండ: అంబేడ్కర్ జీవితం అందరికి ఆదర్శనీయమని తపస్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సేవాదివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూ లమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బద్రినాథ్, పీజీ హెచ్ఎం గంగారా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి సారించిన అధికారులు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని తాగునీటి సమస్యలపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఆర్మూర్‌లోని 1, 2వ వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ రాజు, ఇంజినీరింగ్ ఏఈ రఘు కాలనీల్లో పర్యటించి బోర్లు, తాగునీటి, మినీట్యాంకులను పరిశీలించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

ఒలింపియాడ్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టీఎస్‌వో ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ముత్తు బుధవారం తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామ్ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) పరీక్షలకు జాతీయ స్థాయిలో వై సమీక్ష, ఎం మాన్యరెడ్డి, జి భవ్య, పి హర్షిత్‌రెడ్డి విజేతలుగా నిలిచి బహుమతులు పొందినట్లు పేర్కొన్నారు. పాఠశాల నుంచి 278 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ సత్తాచాటారని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసన్న, విద్య, డీన్ సంతోష్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

బోధన్: వడగళ్ల వానకు పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం డివిజన్‌లో కురిసిన భారీ ఈదురుగాలులు, వడగళ్ల వానకు అధిక సంఖ్యలో పంటలకు నష్టం వాటిల్లిందని, బాధిత రైతులకు ఎకరానికి రూ. 30 వేల చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ధాన్యం క్వింటాలుకు రూ. 500 బోనస్, రూ. 2 లక్షల పంట రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు.

కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

బోధన్: కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. సాలూర మండలంలోని ఖాజా పూర్ గ్రామానికి చెందిన పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సాయిలుకు చెందిన వరి పంట నష్టం కలుగడంతో ఆయన పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. అలాగే సాలూర మండల కేంద్రంలోని పార్టీ నాయకుడు కొరే సంగ్రాం పటేల్ కుమారుడు శ్రీను మూడు రోజుల క్రితం మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, మండల అధ్యక్షుడు గోనే ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్, రెంజల్ మండల వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్, నాయకులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి



లక్కోరలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

వేల్పూర్: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పంటలకు మద్దతు ధర కోసం జాతీయస్థాయిలో చట్టబద్ధత కల్పిస్తామని నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. వే ల్పూర్ మండలం లక్కోరలో బుధవారం నిర్వహించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఎంపీగా అర్వింద్ ఐదేళ్లు చేసింది శూన్యమన్నారు. బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మాణమైనట్లు చెప్పారు. మతం పేరుతో విభజించే వారిని మనం ఎందుకు ఎన్నుకోవాలన్నారు. అనంతరం ఈరవత్రి అనిల్, మానాల మోహన్‌రెడ్డి, సుంకెట అన్వేశ్‌రెడ్డిలు రాష్ట్ర స్థాయి పదవులు పొందడంతో వారిని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ గజమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, బాల్కొండ నియోజవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, అరికెల నర్సారెడ్డి, వినయ్‌రెడ్డి, గడుగు గంగాధర్, సంజీవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం

- ఎంపీ ధర్మపురి అర్వింద్



బోధన్‌లో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

బోధన్‌టౌన్: కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం చేసే పార్టీ అని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని బీటీ నగర్ కాలనీలో నిర్వహించిన ఛాయ్‌పే చర్చ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. రుణమాఫీ, బోనస్ రూ. 500 ఎక్కడికి పోయాయని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ప్రజలు నిలదీయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ - బీజేపీ ఒక్కటే అని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను జైల్లో వేయించింది కనిపించ లేదా అని ప్రశ్నించారు. బంగ్లా దేశీయుల, రోహింగ్యాల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఎవరితో దోస్తీ చేస్తుందో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన నెల రోజుల్లోనే నిజాం చెక్కర కర్మాగారాన్ని తెరిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్‌రెడ్డి, మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీధర్, నాయకులు నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్‌చారి, నాయకులు, రామరాజు, ప్రభాకర్, గోపి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎస్సై



మోర్తాడ్‌లో..

కమ్మర్‌పల్లి: విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని ఎస్సై రాజశేఖర్ అన్నారు. మండలంలోని కోనాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో సైబర్ అంబాసిడర్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీటీం ఇన్‌చార్జి కానిస్టేబుల్ చైతన్య, హెచ్ఎం రాంప్రసాద్, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, గీత, మమత తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో..

మోర్తాడ్: సైబర్ నేరాలు, షీటీంలపై పాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మోర్తాడ్ పోలీసులు అవగాహన కల్పించారు. బుధవారం పాఠశాలలో ఏఎస్సై గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు జరిగే తీరుపై వివరించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పల్లెపాటి వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయులు మగ్గిడి శంకర్, శ్రీరాముల చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది సంతోష్, ప్రవలిక, విద్యార్థులు శ్రీజ, అఫాన్, వసంత్, మౌనిక పాల్గొన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్: మొబైల్‌లోని చిత్రాలు, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచుకోవాలని షీ టీం మహిళ కానిస్టేబుల్ హరిత సూచించారు. మండలంలోని అమ్రాద్ ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు లక్ష్మి, నీరజ, రాజేశ్వర్, జలజ, సాగర్, పవన్, గంగాధర్, రమేశ్ పాల్గొన్నారు.



అమ్రాద్‌లో అవగాహన కల్పిస్తున్న కానిస్టేబుల్

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు



ఆర్మూర్‌లో కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా వేస్తున్న వినయ్‌కుమార్‌రెడ్డి



జీవన్‌రెడ్డి, సునీల్‌కుమార్‌తో మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులు

ఆర్మూర్: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో నియోజకవర్గానికి చెందిన బహుజన సమాజ్‌వాది పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో బుధవారం చేరారు. వీరికి వినయ్‌కుమార్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో ఆర్మూర్ నియోజకర్గ బహుజన్ సమాజ్ వాది పార్టీ ఉపాధ్యక్షుడు సుంకరి నాగరాజు, నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు భూమేశ్‌రెడ్డి, పోషన్న, రాజాగౌడ్, సాయినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్: పట్టణ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మల్లెల రాజశ్రీ లక్ష్మణ్ దంపతులు ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి వారు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, జేజే నర్సయ్య, పల్లె శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో.

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్, కొత్త చెరువు తండా, వాసంగట్టు తండా గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వేల్పూర్ మండలం లక్కోరా ఏఎస్‌జీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ లోక్‌సభ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశంలో టేకుల్ల జలంధర్, లకావత్ సంతోష్ నాయక్, గుగ్లోత్ రమేశ్, ఏలేటి నర్సారెడ్డిలు డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి వారు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిన్నోల్ల రెడ్డి పాల్గొన్నారు.



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌రెడ్డి

సొంతగూటికి చేరిన ఏర్గట్ల జెడ్పీటీసీ

మోర్తాడ్: ఏర్గట్ల జెడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సున్నపు అంజయ్య మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో బుధవారం చేరారు. గతంలో కాంగ్రెస్ నుంచి జెడ్పీటీసీగా గెలిచిన రాజేశ్వర్ బీఆర్ఎస్‌లో చేరారు. మళ్లీ తిరిగి సొంతగూటిలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ విప్ అనిల్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజేశ్వర్‌కు కండువా వేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ప్రమాద బీమా చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఆర్ఎం, మేనేజర్

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులుగా ఉన్న ఇద్దరు మృతి చెందడంతో వారి కుటుంబాలకు మంజూరైన బీమా చెక్కులను బ్యాంకు రీజినల్ మేనేజర్ డీవీఎస్ రామారావు, బ్రాంచ్ మేనేజర్ రాజేశ్వర్‌గౌడ్ బుధవారం పంపిణీ చేశారు. మృతులు సల్లా భోజేందర్, సొంగిలి రాజన్నలు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకంలో బీమా పొందడంతో వారికి కుటుంబాలకు రూ. రెండు లక్షల చొప్పున మంజూరైన బీమా నగదును అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

అనిల్‌కు ఘన సన్మానం..



అనిల్‌ను సన్మానిస్తున్న మేదరి సంఘ సభ్యులు

బాల్కొండ: టీఎస్ ఎండీసీ చైర్మన్, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్‌ను మండలంలోని కిసాన్‌నగర్‌లో స్థానిక మేదరి సంఘ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నాయకులు కపిల్, రాజాలింగం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ..

మండలంలోని బోడెపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నోముల శ్రీనివాస్‌కు శస్త్ర చికిత్స కావడంతో ఆయనను ఈరవత్రి అనిల్ బుధవారం పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



పెర్కిట్: ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శృంగారం వెంకట కిషన్, పుస్కూరు ముఖేశ్, సంఘం బాధ్యులుగా శృంగారం శ్రీనివాస్, పుస్కూరు గంగశేఖర్, సలహాదారులుగా చొక్కల రాజేశ్వర్, గంగామోహన్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

బినోలలో..

నవీపేట: బినోల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కత్రోజీ రాజేశ్వర్, ఉపాధ్యక్షుడిగా కత్రోజీ సత్యనారాయణ, క్యాషియర్లుగా అక్కంపల్లి రాజు, బుక్‌ధర్ కత్రోజీ భూమయ్య, సలహాదారుడిగా వడ్ల దయానంద్ ఎన్నికయ్యారు. అనంతరం సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

పోలీసు కళాజాత

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడలో బుధవారం రాత్రి పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో పిల్లలు ఈతకు వెల్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. మహిళల భద్రతకు షీటీమ్ రక్షణ కల్పిస్తోందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కూలర్ల వితరణ



బోధన్: పట్టణ కేంద్రంలోని గ్రంథాలయం పాఠకుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి శాఖ సభ్యులు రెండు కూలర్లను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులకు బుధవారం అందించారు. క్లబ్ ప్రతినిధులు చదలవాడ వెంకటేశ్వర్‌రావు, బండారి ముత్తయ్య, రాధాకృష్ణమూర్తి, శ్రీనివాసరాజు, లక్ష్మీకాంత్ రెడ్డి, గాంధీ, హ రిబాబు, రమణారెడ్డి, నర్సారెడ్డి, చక్రవర్తి, యార్లగడ్డ శ్రీనివాస్‌రావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు మురహరి, కులకర్ణి దత్తాత్రిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ పనులు ప్రారంభం

నవీపేట: యంచ గ్రామం గోదావరి తీరంలోని వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో లక్ష్మి కళా గోశాల నూతన నిర్మాణ పనులను ముచ్చింతల్ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశ్రమ రుత్వికులు, పండితులు బుధవారం ప్రారంభించారు. గోకుల్ గో సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్నారై కిరణ్ రమ్యశ్రీ దంపతులు, కుటుంబ సభ్యులు యజ్ఞం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్, భూమన్న, సాయిల్, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాలూరలో ఇఫ్తార్ విందు

బోధన్: రంజాన్ మాస ఉపవాస దీక్షలను పురస్కరించుకుని బుధవారం సాయంత్రం సాలూర మండల కేంద్రంలో ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ స్వగృహంలో ముస్లిములకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎండీ షకీల్, గ్రామ పెద్దలు బుద్దె రాజేశ్వర్, కేజీ గంగారాం, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలోని సంఘ భవనంలో పీఆర్టీయూ బోధన్ శాఖ ఆధ్వర్యంలో ముస్లిముల సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రతినిధులు ఎంబెల్లి శంకర్, ఇల్తెపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారం అందజేత

ఆర్మూర్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో విశ్వతేజస్ ట్రెనింగ్ కౌన్సిలింగ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆర్మూర్‌కు చెందిన సవేరా గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ సుమన్‌కు ఉత్తమ ప్రతిభకు ఉగాది పురస్కారం జడ్పీచైర్మన్ విఠల్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఆర్మూర్ పట్టణంలోని సిద్దుల గుట్టపై 20 ఏళ్లుగా అభివృద్ధి పనులకు తనవంతు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రముఖ మెజీషియన్ జాదు యుగేందర్, రంగనాథ్, విశ్వతేజస్ ట్రైనింగ్ కౌన్సిలింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న సుమన్

ఈద్గాల పరిశీలన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఈద్గాలను మున్సిపల్ కమిషనర్ రాజు బుధవారం పరిశీలించారు. రంజాన్ సందర్భంగా ఆర్మూర్, పెర్కిట్‌లోని ఈద్గాలలో పెరిగిన పిచ్చిమొక్కలను సిబ్బందితో తొలగింపు పనులు చేపట్టారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీరింగ్ ఏఈ రఘు, సానిటరి ఎస్సై మహేశ్ ఉన్నారు.

పాఠశాలలో ఉగాది వేడుకలు

నందిపేట్: మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో బుధవారం ఉగాది వేడుకలతో పాటు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కరస్పాండెంట్ బండి రామగౌడ్, మాధురి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందజేత



రుద్రూర్: పేద ముస్లిములు రంజాన్ వేడుకలను జరుపుకోవాలన్న ఉద్దేశంతో తోఫా అందజేయడం అభినందనీయమని డీసీసీ కార్యదర్శి, కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్ అన్నారు. కోటగిరి మండల కేంద్రంలో 30 మందికి మాజీ కోఆప్షన్ సభ్యుడు హకీం ఆధ్వర్యంలో రంజాన్ తోఫాను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు షాహీద్, బర్ల మధు, ఎజాస్ ఖాన్, అబ్దుల్ వాజీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా యాదగిరి



పెర్కిట్: ఆలూర్ మండలం దేగాం గ్రామానికి చెందిన బండారి యాదగిరి బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైనట్లు ఆ పార్టీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు బుధవారం తెలిపారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. నియామకానికి కృషి చేసిన ఎంపీ అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	మైదాన్(హిందీ)- 10.00, 10.25, లవ్‌గురు (తెలుగు)-01.50 శ్రీరంగనీతులు -7.40 గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-5.00
స్క్రీన్-2 -	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.00, 4.25, 10.50 ది ఫ్యామిలీ స్టార్ -01.00, 7.25
స్క్రీన్-3 -	బడేమియా చోటే మియా (తెలుగు)- 11.50, 6.30, గీతాంజలి మళ్లీ వచ్చింది - 3.25, 10.05
స్క్రీన్-4 -	గీతాంజలి మళ్లీ వచ్చింది - 10.15 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 1.20, 10.35 లవ్‌గురు-04.15, 7.25

సంక్షిప్తం

కరపత్రాల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్నూరుకాపు సంఘంలో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఈనెల 23న నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ప్రజలు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ సభ్యులు నందు, ప్రవీణ్, రవి, అక్షయ్, ప్రేమ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బాల్కొండ: ముప్కాల్‌మండల కేంద్రంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం షెడ్డు నిర్మాణ పనులను కమిటీ సభ్యులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కబడ్డీ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు గంగాధర్, టి సాయన్న, జక్కుల ప్రవీణ్, గద్దల గంగారాం, మోతె గంగా . రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానూరి వర్ధంతి సభ

నందిపేట్: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కానూరి వెంకటేశ్వర రావు 9వ వర్ధంతి సభను మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకుడు కె గంగాధర్, దేవన్న, సతీశ్, విశ్వనాథ శ్రీనివాస్, భోజేందర్, ఫరీద్, నరేందర్ పాల్గొన్నారు.

రుద్రూర్ హైస్కూల్‌లో సేవా దివస్

రుద్రూర్: మండల కేంద్రంలోని రుద్రూర్ బాలుర హైస్కూల్‌లో బుధవారం తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా సేవా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అంబేడ్కర్ ఆశయాలను, ఆదర్శాల గూర్చి వివరించారు. తపస్ రాష్ట్ర బాధ్యుడు కర్నె శంకర్, మండల అధ్యక్షుడు గాండ్ల మోహన్, సునీల్, స్కూల్ ఇన్‌చార్జి భగత్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

పెర్కిట్: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు ప్రిన్సిపాల్ మహమ్మద్ మిన్హాజ్ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

మాక్లూర్: మండలంలోని గొట్టిముక్కలలో పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి కిరణ్ దేశ్‌పాండే బుధవారం తెలిపారు. మొత్తం 435 పశువులకు టీకాలు వేసి వేసవిలో పశువులపై తీసుకోవాల్సిన జాగ్రతలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది వినీత, గంగాజమున, సుదీర్, అహ్మద్‌పాషా, జైల్‌సింగ్, శ్రీనివాస్, గంగాధర్, పుష్ప, లక్ష్మి పాల్గొన్నారు.

అధికారులకు వినతి

రుద్రూర్: కోటగిరి మండలంలో సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల తహసీల్దార్ సునీతకు, వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావుకు వినతిపత్రాలు అందచేశారు. వర్షాలు కురుస్తున్నందుకు అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు సాయిలు, గజేందర్, శంకర్, హన్మాండ్లు, గంగారాం ఉన్నారు.